క్లుప్తంగా

ముగిసిన పోలేరమ్మ కొలుపులు



లంకెలకూరపాడు(ముప్పాళ్ళ): మండలంలోని లంకెలకూరపాడు గ్రామంలో పోలేరమ్మతల్లి కొలుపులు ఆదివారంతో ముగిశాయి. కార్యక్రమంలో గ్రామస్తులు పొంగళ్ళు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి అంబటి రాంబాబు, మాజీ శాసనసభ్యులు యర్రంవెంకటేశ్వరరెడ్డిలు పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించుచున్నారు. సర్పంచ్ మోర్తాలవెంకటరమణారెడ్డి, ముప్పాళ్ళ సొసైటీ అధ్యక్షుడు అన్నపురెడ్డిసాయిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రభాకరరెడ్డి, కిక్కురురామిరెడ్డి, నక్కాశ్రీనివాసరావు తదితరులు అమ్మవారికి దర్శించుకున్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

31న మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

సత్తెనపల్లి: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 31న సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మి ఆదివారం తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ చల్లంచర్ల లక్ష్మీ తులసి అధ్యక్షతన జరిగే కౌన్సిల్ సాధారణ సమావేశానికి ఎక్స్‌అఫీషియో గా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు హాజరవుతారన్నారు. అజెండాలోని అన్ని అంశాలపై చర్చించి ఆమోదించడం జరుగుతుందన్నారు. అన్ని వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, సెక్షన్ హెడ్లు, అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

జూన్ 1న కల్యాణ వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట



రాజుపాలెం: మండలంలోని పెదనెమలిపురిలో నూతనంగా నిర్మించిన దేవస్థానంలో జూన్ 1వ తేదీన శ్రీదేవిభూదేవిసమేత శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టమహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. దీనికి గాను ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. అదే రోజు శ్రీహనుమంత్ విగ్రహం, ద్వారపాలకులు, జీవధ్వజస్తంభం, ఆలయశిఖర కలశములు ప్రతిష్ఠించనున్నారు. అదేవిధంగా శ్రీవేణు గోపాలస్వామి దేవాలయంలో ధ్వజస్తంభం ముఖ్యద్వారమున శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. ప్రతిష్ఠ కార్యక్రమానికి భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు.

హోంగార్డుకు రివార్డు



నకరికల్లు: చోరీ కేసు చేదించడంలో తనదైన పాత్ర పోషించిన హోంగార్డు సయ్యద్ సైదాకు పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి రివార్డు అందజేశారు. కార్లను అద్దెకు తీసుకుని చోరీకి పాల్పడుతున్న కేసును నరసరావుపేట పోలీసులు చేదించారు. కేసును చేదించిన బృందంలో నకరికల్లుకు చెందిన గుండ్లపల్లి గ్రామానికి చెందిన హోంగార్డు సయ్యద్ సైదా కూడా తన వంతు కీలకపాత్ర పోషించడంతో రివార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు హోంగార్డును అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

యడ్లపాడు: రోడ్డుపై ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొట్టిన క్రమంలో వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యడ్లపాడు మండలం వంకాయలపాడు గ్రామానికి చెందిన తుమ్మలూరి రాజేష్ వ్యక్తిగత పనులపై శనివారం బైక్‌పై చిలకలూరిపేట వెళ్లి తిరిగి వంకాయలపాడు వస్తుండగా తిమ్మాపురం కల్పతరువు నూలుమిల్లు సమీపంలో ఆపిఉన్న బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో కిందపడిన అతనికి తలకు, కళ్లవద్ద, కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. స్థానికుల నుంచి సమాచారం అందుకున్న 108 వాహన సిబ్బంది క్షతగాత్రుడిని గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు. మద్యం సేవించి ఉన్నందునే ఈ ప్రమాదం జరిగిందని, వైద్యుల పరిశీలనలో వెల్లడైనట్లు ఎస్ఐ పైడి రాంబాబు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

క్రికెట్ కిట్ పంపిణీ

శావల్యాపురం: మండలంలోని కొత్తలూరు గ్రామం ఎంపీటీసీ సభ్యురాలు దావులూరు సంపూర్ణ–శ్రీనివాసరావు దంపతులు రూ. 10వేలు విలువ చేసే క్రికెట్ కిట్‌ను ఎస్సీ కాలనీలో యువకులకు ఆదివారం పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఐతాం పాపయ్య, నాగార్జున, బండెల దేవానందం పాల్గొన్నారు.

ఆర్ఆర్ఆర్‌తో పరిశుభ్రం

- పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుద్దాం
- పట్టణంలో 15 ఆర్ఆర్ఆర్ సెంటర్లు ప్రారంభం
- పనికిరాని వస్తువులు పునర్వినియోగానికి అనువు



పట్టణంలోని 13,14 వార్డుల్లో ఆర్ఆర్ఆర్ సెంటర్ ప్రారంభంలో చల్లంచర్ల సాంబశివరావు, కమిషనర్

సత్తెనపల్లి: ఇళ్లలో అవసరం లేని వస్తువులు ఎక్కడ పడితే అక్కడ పడేయవద్దు. చెత్తను కూడా సద్వినియోగం చేయడం ద్వారా ఇతరుల అవసరాలు తీరుతాయి. పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదామని పట్టణాల్లో ఆర్ఆర్ ఆర్ (రెడ్యూస్,రీసైకిల్,రీయూజ్) కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. వీటి ద్వారా పారిశుద్ధ్య సమస్య మరింత తొలగుతుందని ప్రభుత్వం చెబుతోంది. ఆయా కేంద్రాల ఉపయోగాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మరోవైపు పేదలు కూడా దీనిని సద్వినియోగం చేసుకునేలా! ప్రచారం చేపట్టారు. గత ప్రభుత్వ హయంలో సరైన డ్రైయిన్ నిర్మాణాలు చేపట్టక పోవడం వల్లన పట్టణంలో ఎక్కడిక్కడే చెత్త పేరుకుపోయింది. స్వచ్ఛభారత్‌లో భాగంగా ఎంత అవగాహన కల్పించినా ఫలితం ఉండడం లేదు.ఈ క్రమంలో తడి, పొడి, హానికరమైన చెత్తను వేరు చేసేందుకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు నేతృత్వంలో దాతల సహకారంతో ఇంటింటికీ రెండేసి డబ్బాలు పంపిణీ చేశారు. దీంతో ఫలితంలో మార్పు కనబడతుంది. ఇళ్ళ వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందిస్తున్నారు. పట్టణంలో రోజుకు 22 మెట్రిక్ టన్నుల వరకు చెత్త ఉత్పత్తవుతోంది. దీనిలో 17 మెట్రిక్ టన్నుల పొడి చెత్తను యడ్లపాడు జిందాల్‌కు తరలిస్తుండ గా 5 మెట్రిక్ టన్నుల తడి చెత్తను పిడుగురాళ్ళ మహింద్రా అండ్ మహింద్రాకు తరలిస్తున్నారు. పట్టణంలో రోజూ పారిశుద్ధ్య పనుల నిర్వహణ, చెత్త తొలగింపునకు పారిశుద్ధ్య సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మేరా లైఫ్ మేరా స్వచ్ఛ షహర్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా పట్టణంలోని 15 సచివాలయాల పరిధిలో 15 ఆర్ఆర్ఆర్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటి ఉపయోగా లు, ప్రయోజనాలను శానిటరీ ఇన్‌స్పెక్టర్, శానిటరీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

సత్తెనపల్లి సమాచారం	
మున్సిపాలీ	: సత్తెనపల్లి
వార్డులు	:31
జనాభా	:56,721
రోజూ వెలువడే చెత్త	: 22 మెట్రిక్ టన్నులు
సచివాయాలు	:15
ఆర్ఆర్ఆర్ సెంటర్లు	:15

ఏయే వస్తువులు తీసుకుంటారంటే....

సత్తెనపల్లి పట్టణంలో 31 వార్డులు ఉన్నాయి. వీటి పరిధిలో 15 సచివాలయాలు ఉన్నాయి. ఒక్కో సచివాలయానికి ఒకటి చొప్పున 15 ఆర్ఆర్ఆర్ సెంటర్లను ఏర్పాటు చేశారు. మొత్తం 20 రోజుల పాటు పాత వస్తువుల సేకరణ కొనసాగుతుంది. ప్రజలు, వాణిజ్య సంస్థలు వినియోగించి వదిలేసి వస్తువులను ఇక్కడ తీసుకుంటారు. దుస్తులు, బూట్లు, టోపీలు, పరుపులు, దుప్పట్లు, పుస్తకాలు, బ్యాగ్‌లు, పిల్లలు ఆడుకునే బొమ్మలు, సైకిళ్లు, చెక్క, ఇనుపకుర్చీలు, మంచాలు, ఎలక్ట్రానిక్ వస్తువులను అందించ వచ్చు. వీటిని అవసరమైన వారికి అందిస్తారు. కొన్నింటిని పునర్వినియోగానికి అనువుగా మలుస్తారు.

సద్వినియోగం చేసుకోవాలి



ఆర్ఆర్ఆర్ కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. విలువైన సామగ్రిని చెత్తకుప్పల్లో పారేసే బదులు కేంద్రాల్లో అప్పగించడం మేలు. తద్వారా పట్టణాల్లో పారిశుద్ధ్య సమస్య తొలగుతుంది. మరో పక్క పర్యావరణ పరిరక్షణ జరుగుతుంది. ఎక్కువ సామగ్రి ఇచ్చేవారికి బహుమతులు కూడా అందించేందుకు చర్యలు చేపడతాం. రెడ్యూస్, రీసైకిల్, రీయూజ్‌కు అనువైన వస్తువులు అందించడం మంచిది.

–కొలిమి షమ్మి, మున్సిపల్ కమిషనర్, సత్తెనపల్లి

బెల్లంకొండ వలంటీర్లకు సన్మానం



బెల్లంకొండలో వలంటీర్లకు సన్మానం చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



సీసీరోడ్డుకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

పెదకూరపాడు: రాష్ట్రంలో ఏకుటుంబానికైనా కష్టం వస్తే ముందుడేది వలంటీర్లు మాత్రమే అన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. బెల్లంకొండలోని జెడ్పీ పాఠశాల ఆవరణలో ఆదివారం వలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సేవా మిత్ర, సేవా రత్న, సేవ వజ్ర పురస్కారాలను పొందిన వలంటీర్లను శాల్వలతో సత్కరించారు. మండలంలోని 137 మందికి నగదు బహుమతులను అందించారు. అనంతరం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ పేద వారికి కష్టం వస్తే వలంటీర్లకు ఫోను చేస్తే సొంత మనుషులా వచ్చి అలుపెరగని సేవలు అందిస్తారన్నారు. ప్రతి కుటుంబంతో మమేకమై వారికి సేవలు అందిస్తుంది వలంటీర్లు మాత్రమే అన్నారు. కరోనా సమయంలో వలంటీర్లు అందించిన సేవలను కొనియాడారు. ఫీవర్ సర్వేలో చురుకుగా పాల్గొని అందించిన సేవలు వలె కట్టలేనివన్నారు. వలంటీర్లకు కేటాయించిన ప్రతి కుటుంబానికి సొంత మనిషిగా మారారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వలంటీర్లు వ్యవస్థ చరిత్రత్మకమన్నారు. ప్రభుత్వ యంత్రాగానికి కళ్లు, చెవులుగా వలంటీర్లు ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకంలో వలంటీర్లు కృషి ఉందన్నారు. వచ్చే ఎన్నికలలో గెలుపు కోసం కృషి చేయాలన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన....

బెల్లంకొండలోరూ.15 లక్షల సీజీఎం నిధులతో సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ పద్మ వెంకటేశ్వరరెడ్డి,వైఎస్ ఎంపీపీ మరియదాసు, భాష, సొసైటి అధ్యక్షుడు భద్రయ్య, మండల సచివాలయ కన్వీనర్ గాదె వెంకటరెడ్డి, మర్రి ప్రసాద్‌రెడ్డి, దరీయా, మౌలాలి, బడేబచ్చ, సిరిపురం జాన్‌పీరా, షరీఫ్, ఎంపీడీవో వెంకటరెడ్డి, తహసీల్దార్ బండి నిర్మల, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వడదెబ్బతో కంటిచూపుకు ప్రమాదం

డాక్టర్ వివేకానందరెడ్డి



కంటివైద్యశిబిరంలో కంటిపరీక్షలు చేస్తున్న డాక్టర్ వివేకానందరెడ్డి

నకరికల్లు: వేసవిలో కళ్లకు వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ఎం.వివేకానందరెడ్డి సూచించారు. నరసరావుపేటలోని డాక్టర్ ఎం.వి.రెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నకరికల్లులో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వివేకానందరెడ్డి మాట్లాడుతూ వేసవి వడగాడ్పుల వల్ల కళ్లు వడదెబ్బకు గురై కంటిచూపుకు ముప్పు వాటిల్లే ప్రమాదముందన్నారు. తలకు తలపాగా లేదా టోపీ, కళ్లకు చలువ అద్దాలు ధరించాలన్నారు. సాధ్యమైనంతవరకు ఎండ ఎక్కువగా ఉన్న వేళల్లో బయటకు రాకూడదన్నారు. వైద్యశిబిరంలో 105 మందికి కంటి పరీక్షలు చేసి 40 మందికి కంటిశుక్లము ఉన్నట్లు గుర్తించామన్నారు. వారికి డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా కంటిశుక్లము శస్త్రచికిత్సలు చేస్తామన్నారు. తమ వైద్యశాలలో డాక్టర్ లఖింశెట్టి సృజన చంటిపిల్లల కంటి సమస్యలకు చికిత్స చేస్తారన్నారు. కార్యక్రమంలో సంగుల మల్లిఖార్జున, షేక్.బాజి, ఆప్టిమెట్రిస్ట్ వెంకటరెడ్డి, టెక్నీషియన్ అంకమరావు, సిబ్బంది శివారెడ్డి, దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆగి ఉన్న కారును ఢీకొట్టిన లారీ



లారీ ఢీకొని దెబ్బతిన్న కారుముందు భాగం

శావల్యాపురం: మండల కేంద్రం శావల్యాపురం ప్రధాన సెంటర్ జాతీయ రహదారి మార్గంలో ఆగి ఉన్న కారును లారీ ఢీకొట్టిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. స్థానికుల వివరాల మేరకు త్రిపురాంతకంలో వేంచేసియున్న బాలత్రిపురసుందరిదేవి అమ్మవారి దర్శనం చేసుకొని తిరిగి గుంటూరుకు బయలుదేరిన శరత్‌చంద్రబోసు కుటుంబసభ్యులు, స్నేహితులు నలుగురు కారులో వస్తున్నారు. ఈక్రమంలో శావల్యాపురం సెంటరు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద కారు రోడ్డు పక్కన నిలిపారు. ఇదే క్రమంలో పిడుగురాళ్ల నుంచి బెంగళూరుకు పొదరులోడుతో వెళుతున్న లారీ అతివేగంతో కారును ఢీకొట్టింది. లారీ ఆగకుండా పోతుండగా గ్రామస్తులు కేకలు వేసి లారీని నిలుపుదల చేసి పోలీసులకు సమాచారం అందించారు. అయితే కారులో ఉన్నవారికి ఎటువంటి గాయాలు కాలేదు. కారు ముందుబాగం పూర్తిస్థాయిలో దెబ్బతింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని, వివరాలు సేకరించి లారీని స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

గ్రామోదయం సమస్యలకు పరిష్కారం

వినుకొండ(నూజెండ్ల): వినుకొండ రూరల్ మండలంలోని ఉప్పరపాలెం గ్రామపంచాయతీలో గ్రామోదయంలో భాగంగా గత శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ పర్యటించి పారిశుద్ధ్యంపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ మేరకు ఎంపీడీఓ మంగాపురనాథ్ సచివాలయ సిబ్బంది, గ్రామపెద్దలతో సమావేశం నిర్వహించి పారిశుద్ధ్యంపై చేపట్టాల్సిన చర్యల గురించి వివరించి యుద్ధప్రాతిపదికన పనులను ప్రారంభించారు. మురుగునీరు పారుదలకు కచ్చా డ్రైయిన్స్ ఏర్పాటు చేసి పారిశుద్ధ్య పనులు చేపట్టారు. అలాగే గ్రామస్తులకు మంచినీటి సౌకర్యం కల్పించారు. ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి శ్రీనుబాబు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

31న శంభులింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట

దమ్మాలపాడు(ముప్పాళ్ళ): మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో ఈ నెల 31వ తేదీన శ్రీశంభులింగేశ్వరస్వామి, పార్వతిదేవి, ధ్వజస్తంభ, చండీశ్వర, శ్రీఆంజనేయస్వామి, శ్రీవేణుగోపాలస్వామి, అదిత్యాది నవగ్రహముల నూతన విగ్రహ ప్రతిష్టమహోత్సవం జరుగుతుందని ఈ.ఓ ఈ.సత్యనారాయణరెడ్డి ఆదివారం తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 29వ తేదీ నుంచి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ప్రతిష్ట మహోత్సవం అనంతరం 31వ తేదీ ఉదయం 11గంటలకు పార్వతిసహిత శ్రీశంభులింగేశ్వరస్వామి వారికి కల్యాణం నిర్వహించబడుతుందన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.


విద్యార్థినికి ఆర్థిక సహాయం

నరసరావుపేట ఈస్ట్: ఏపీ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం పల్నాడుజిల్లా అధ్యక్షుడు చేగు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్య విద్యార్థినికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. డిగ్రీ విద్యనభ్యసిస్తున్న చిలకలూరిపేట మండలం బొందిలిపాలెం గ్రామానికి చెందిన పేలూరి దివ్య విద్యాభ్యాసం నిమిత్తం ఈనగదు సహాయాన్ని ఆదివారం అందించారు. దాతలు అయ్యప్పస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొత్తూరి వెంకటశివవేణుగోపాల్, ఆలయ ధర్మకర్త మండవ సీతారామాంజనేయులు, రొటేరియన్ కపలవాయి రమేష్‌చంద్రదత్ పాల్గొన్నారు.

31న మాన్యం భూముల వేలం

బొల్లాపల్లి: మండలంలోని వెల్లటూరు గ్రామంలో రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో పలు దేవాలయాలకు చెందిన మాన్యం భూముల కౌలు వేలం ఈ నెల 31న నిర్వహిస్తామని ఈఓ బి.శ్రీనివాసులు తెలిపారు. అదే గ్రామంలోని వేణుగోపాలస్వామికి చెందిన 18.60 ఎకరాల భూమి, పార్వతీసమేత సోమేశ్వరస్వామి దేవాలయానికి చెందిన మాన్యం 5 ఎకరాలు, గంగమ్మ అమ్మవారి మాన్యం 7 ఎకరాలు, అదేవిధంగా వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో గదుల అద్దెకు సంబంధించి వేలంతో పాటు రావులాపురంలో వేంచేసి ఉన్న మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన భూములకు వేలం ఈ నెల 31న ఉదయం 10గంటల నుంచి 11.30గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామికి చెందిన భూములు మండలంలోని రేమిడిచర్ల గ్రామపరిధిలో 4.41 ఎకరాలు, ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం బీర్నీడుపల్లి గ్రామపరిధిలో 2.08 ఎకరాలు భూములకు సంబంధించి వెల్లటూరు గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో వేలం పాట నిర్వహిస్తామన్నారు. దేవదాయ ధర్మాదాయ శాఖ చట్టం నిబంధనలకు, షరతులకు లోబడి వేలంలో పాల్గొనదలిచిన వారు రూ.5వేలు, రూ.10వేలు ధరావతు చెల్లించాల్సి ఉంటుందని ఈఓ తెలిపారు.

కారుచోలలో కంటి వైద్య శిబిరం



యడ్లపాడు: ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని షేక్ జాన్‌సైదా చెప్పారు. మండలంలోని కారుచోల గ్రామం ఉర్దూ పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత మెగా కంటివైద్య శిబిరాన్ని జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. సంస్థ చైర్మన్ జాన్‌సైదా ప్రారంభించిన ఈ శిబిరంలో గ్రామస్తులతో పాటు సమీప ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు. కంటికి సంబంధించిన వైద్యులు 320 మందికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. అనంతరం బోయపాలెం గ్రామంలో ఇటీవల నిర్వహించిన శిబిరంలో గుర్తించిన 125 మందికి కళ్లజోళ్లను అందజేసినట్లు ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు కంజుల వీరారెడ్డి, గొంటు శ్రీనివాసరెడ్డి, జాలాది సుబ్బారావు, చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, ఈదర కోటయ్య స్వామి, బాష, కొమ్మనబోయిన రమేష్, పట్నం కరిముల్లా, కూరపాటి ఆంజనేయులు, జమ్మలమడక ఆదిబాబు, కొక్కిరి చిట్టిబాబు, బీవీరెడ్డి, కారుచోల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సత్కారం



టెన్త్‌లో ప్రతిభచాటి సత్కారం అందుకున్న పద్మశాలి విద్యార్థులతో అచ్యుత శివప్రసాద్

సత్తెనపల్లి: దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే విద్యలో విప్లవాత్మక సంస్కరణలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారని వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్ అన్నారు. పట్టణంలోని 24వ వార్డు పాత సాలిపేటలో గల భావనఋషి గుడిలో పద్మశాలి బహుత్తమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో 10వ తరగతిలో 500 మార్కులు పైగా సాధించిన పద్మశాలి విద్యార్థులను పద్మశాలి యువజన నేత అవ్వారు లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఆదివారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అచ్యుత శివప్రసాద్ మాట్లాడుతూ పేద విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదవాలని, అప్పుడే వారికి బంగారు భవిష్యత్తు లభిస్తుందనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాడు – నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ పాఠశాలలకు మించిన వసతులు కల్పిస్తుందన్నారు. పేద విద్యార్థులకు విద్య భారం కాకూడదని విద్యార్థు లందరూ బాగా చదువుకోవాలని ఉద్దేశంతో అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం అమలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో 500 మార్కులు దాటిన పద్మశాలి విద్యార్థులకు పద్మశాలి యువజన నేత అవ్వారు లక్ష్మణరావు ఒక్కో విద్యార్థికి రూ.2 వేలు చొప్పున ప్రోత్సాహక నగదు బహుమతిని అందించారు. టెన్త్‌లో 500 మార్కులు దాటిన పద్మశాలి విద్యార్థులు అవ్వారు, పవన్ తేజ, మారెళ్ళ ఆంజనేయులు, దివి సాహితీ రామ్, కుప్పడపు లావణ్య, చేపూరి వెంకట శ్రీరామ్, అవ్వారు ధరణి లను పూలమాలలు, దుశ్శాలువాలు, నగదు ప్రోత్సాహకాలతో సత్కరించారు. కార్యక్రమం లో పాత సాలిపేట బహుత్తమ సంఘ నాయకులు మామిడి విజయకుమార్, బూదాటి వెంకటేశ్వర్లు గంజి రామలింగేశ్వర రావు, గాత్రం కోటేశ్వరరావు, గాత్రం కుముదిని దేవి, జింకా పుల్లారావు, జింకా రామారావు, దామర్ల జగన్ మోహన్‌రావు, అవ్వారు లక్ష్మణ, కుప్పడపు కిషోర్, అనుముల పాపారావు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో ఉపాధిహామీ గ్రామసభలు

బొల్లవరం(ముప్పాళ్ళ): మండలంలోని బొల్లవరం, నార్నెపాడు గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం సామాజిక తనిఖీ గ్రామసభ ఆదివారం జరిగింది. 2022–23 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీపథకంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు చేపట్టిన తనిఖీ అంశాలను గ్రామసభలో చదివి వినిపించారు. ఆయా గ్రామసభల్లో ఏపీఓ రామారావు, ఎస్సార్పీ వెంకటేశ్వరరావు, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జూన్ 1వ తేదీ వరకు గ్రామసభలు....

2022–23 ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై అన్ని గ్రామాల్లోను ఈ నెల 28వ తేదీ నుంచి జూన్1వ తేదీ వరకు గ్రామసభలు జరుగుతాయని ఏపీఓ రామారావు తెలిపారు. 29వ తేదీన లంకెలకూరపాడు, ముప్పాళ్ళ, గోళ్ళపాడు, మాదల గ్రామాల్లోను గ్రామసభ జరుగుతుందన్నారు. 30వ తేదీన రుద్రవరం, దమ్మాలపాడు, జూన్1వ తేదీన పలుదేవర్లపాడు, కుందురువారిపాలెం, ఇరుకుపాలెం, తురకపాలెం, తొండపి, చాగంటివారిపాలెం గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయన్నారు. ఆయా గ్రామాల్లో జరిగే గ్రామసభల్లో ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి అవకతవకలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావచ్చన్నారు. జూన్ 2వ తేదీన ఉదయం 10 గంటలకు మండల పరిషత్ కార్యాలయం వద్ద సామాజిక తనిఖీ ప్రజావేదిక జరుగుతుందన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




2003 పదో తరగతి పూర్వవిద్యార్థుల బ్యాచ్

పెదకూరపాడు: తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు, దేవాలయం లాంటి పాఠశాలకు ఆర్థికంగా తోడ్పటు అందిస్తామని 75 త్యాళ్ళూరు జెడ్పీపాఠశాలలో 2003లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు తెలిపారు. ఆదివారం 75 త్యాళ్ళూరులోని జెడ్పీ పాఠశాలలో 2003 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడో స్థిరపడిన వారు తమకు చదువులు చెప్పిన గురువులు, విద్యాను అందించిన పాఠశాలలను చూసి మురిసిపోయ్యారు. అప్యాయంగా పలకరింపులు అనురాగాలతో సంతోషంగా గడిపారు. ఆనాటి జ్ఞాపకాలను స్మరించుకుంటు చదువుకున్న తరగతి గదుల్లో రోజాంత గడిపారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు, ప్రస్తుత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి చదువుతో పాటు సంస్కరణ ఉండే విధంగా దేశభక్తిని అలవర్చాలన్నారు. పుట్టిన ఊరుకు చదువులు చెప్పిన గురువులకు మంచి పేరు తెచ్చిన వారు ఉత్తమ విద్యార్థి అన్నారు. పాఠశాల అభివృద్ధికి , గురువులకు ఆర్థికంగా తమ వంతు సహాయం చేస్తామన్నారు.

కార్యక్రమంలో పాఠశాల పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, భవనం నర్సింహరెడ్డి, ఆర్ శివకుమారి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు



కోదండ రామస్వామి దేవాలయం

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని కోదండ రామస్వామి దేవాలయంలో ఈ నెల 29వ తేదీ నుంచి 31వ తేదీ వరకు కోదండ రామస్వామివారి నూతన పంచలోహ ఉత్సవ విగ్రహాలు, హనుమత్, విగ్రహ, రాజ్యలక్ష్మి విగ్రహాలు, ధ్వజస్తంభ, రాజగోపుర ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహకులు తెలిపారు. విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు టీటీడీ ఆగమ పండితులు శ్రీమాన్ డాక్టర్ నారాయణం తనజ్ విష్ణువర్ధనాచార్యులు ఆధ్వర్యంలో అనువంశిక అర్చకులు నారాయణం రామమోహనాచార్యులు పర్యవేక్షణలో జరగనున్నట్లు వివరించారు. ఈ నెల 29వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 29 నుంచి 30వ తేదీ వరకు భగవత్ ప్రార్థనం, విష్వక్సేనారాధనం, పుణ్యాహవాచనం, అగ్ని ప్రణయనం, కుంభారాధనం, మహాశాంతి హోమం, మంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. చివరి రోజు 31వ తేదీన స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠతో పాటు ధ్వజస్తంభ స్థాపన, రాజగోపుర ప్రతిష్ఠ వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా కోదండ రామస్వామి వారి కళ్యాణ మహోత్సవం జరపనున్నట్లు తెలిపారు. భక్తులందరికి అన్నసంతర్పణ కార్యక్రమం ఉంటుందని, భక్తులు వేలాదిగా పాల్గొని ప్రతిష్టా మహోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు.

కొనసాగుతున్న ప్రతిష్టా మహోత్సవాలు

శావల్యాపురం: మండలంలోని చినకంచర్ల గ్రామంలో నూతన దేవాలయాల ప్రతిష్టా వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామస్తులు దాతలు సహకారంతో రూ.2కోట్ల వ్యయంతో చేపట్టిన నూతన దేవాలయాలు కోదండ రామస్వామి, లక్ష్మీనరసింహాస్వామి, బొడ్రాయి, జీవధ్వజ విగ్రహాలు ప్రతిష్టా మహోత్సవాలు ఆగమ సిద్ధాంతి వేదపండితులు శ్రీపతి అనంతచార్యులు సారథ్యంలో ప్రతిష్టా వేడుకలు ఈనెల 31న ఉదయం 8.12 నిమిషాలకు వైభవంగా జరుగుతాయన్నారు. ఆదివారం ప్రతిష్టా కార్యక్రమాల్లో భాగంగా మూడోవ రోజు విగ్రహాలకు పంచమృత అభిషేకాలు, పరిహారహోమం, శీతల యంత్రహోమాలు, క్షీరాధివాసం దంపతులచే పూజ కార్యక్రమాలు వేదపండితులు ఘనంగా నిర్వహించారు. చివరిరోజు భారీ అన్నదానం ఏర్పాటు ఉంటుందన్నారు.